

# జ్ఞాన సౌందర్యం

శ్రీమతి పెద్దింటి విజయలక్ష్మి

జ్ఞాన పూర్తి పేరు జ్ఞానేశ్వరి. కాని నాకు దాన్ని జ్ఞాన అనడమే ఇష్టం.

అది మంచిది. అంటే దాని మాట మంచిది. దాని హృదయం మంచిది. ఈ మంచితనమే దాని అందం! అదే దాని హృదయ సౌందర్యం. కానీ, పాపం! మనిషికి — అంటే జ్ఞాన రూపుకి ఆ అందం లేదు. ప్రపంచానికి కావలసింది అదే! దాని హృదయ సౌందర్యాన్ని గ్రహించే హృదయం నూటికో, కోటికో ఒక్కటి.

నా కదంటే ఎంతో జాలి, కరుణ. దానికోసం నే నప్పుడప్పుడు కన్నీళ్ళు కార్చానంటే అతిశయోక్తి కాదు. అబద్ధం కాదు. జ్ఞాన నల్లగా ఉంటుంది. పోనీ ఆకర్షించే కన్నులు, తీర్చైన ముక్కు, అందమైన పలువరస, వాలు జడ — ఇన్నింటిలో ఏ ఒక్కటీ లేదు జ్ఞానకు. మనిషి సన్నగా, పొడవుగా రివటలా ఉంటుందా? అంటే అదీ లేదు. పోనీ, అన్నింటినీ తలదన్నే డబ్బున్నా ఉందా అంటే అదీ లేదు.

అందువల్ల జ్ఞాన ఎన్ని అవమానాలను భరించిందో, ఎంత ఏడ్చిందో లెక్కలేదు.

ఒకసారి — రెండవ సంవత్సరం బి. ఎ. చదివేటప్పుడనుకుంటాను. జ్ఞాన విరక్తితో మునిగిపోయి బ్రతుకుమీద విసుగుపుట్టి నూతిలో దూకాలనిపోయింది. ఆ రోజెందుకో ఇంట్లో ఎవ్వరూ లేరు. ఎండాకాల ప్రవేశం దాని వేడిని చూపుతూంది కాబోలు.— చుట్టుపక్కలంతా కూడా ఎవరి ఇళ్ళల్లో వాళ్ళు సదు మణిగి ఉన్నారు. జ్ఞాన ఇంట్లో అదీ, మా ఇంట్లో నేనూ మిగిలిపోయాను. చదివి చదివి బుర్ర వేడెక్కిపోతే—ఇంక ఆ గదిలో నుంచి బయటికి రావాలనీ, పెరటిలోకి వెళ్ళి జామకాయ కోసుకు తినాలని అనిపించింది. వీధి తలుపు తాళం పెట్టి, పెరటిలోకి వచ్చాను. అక్కడి దృశ్యాన్ని చూసి వచ్చిన దాన్ని వచ్చినట్టు క్షణం స్తంభించి పోయాను. హడలిపోయాను, జ్ఞాన నూతి గోడ మీద ఎక్కి కూర్చుంది. కాళ్ళు రెండూ నూతిలోకి వేళ్ళాడదీసి, చేతులు జోడించి, కళ్ళు మూసుకుని ఏదో గొణుగుతూంది.

మధ్య మధ్య 'అమ్మా' అనే పదం అది ఉచ్చరించటం నేను ఆలకించాను. దాని అంతర్యం నా కర్థమై పోయింది. నేను వచ్చిన అలికిడి కూడా అది గ్రహించలేదు. అసలు నేను చప్పుడు కాకుండానే వచ్చాను. ఈ రావటం రెండు నిమిషాలు ఆలస్యమై ఉంటే? అనుకున్నాను. నా గుండె దడదడ లాడింది. పిల్లిలా అడుగుమీద అడుగువేసుకుంటూ వెళ్ళి మరు క్షణం దాన్నిపట్టుకున్నాను. ఇలా ఎవరూ చూడలేదు కాబోలు నా స్పర్శకు ఉలిక్కి పడింది అది!

చిరకాలము నిలిచియుండు
పరిమళమునకు మరియు
రోజంతా తాజాగా ఉండుటకు
"రంభ" మరికొళందు అత్తరు
మరియు లగ్జరీ టాల్క్




50 గ్రాముల మరికొళందు లగ్జరీ టాల్కు
ధర రు 2-60




4 Ml. సీసా ధర
రు. 7-50

మరికొళందు చిన్నసైజు రు. 1-30
మరికొళందు పెద్దసైజు రు. 5-25
స్థానిక పన్నులు అదనము
ఇంకను 32 ఇతర రకముల అత్తరుల
కూడ తయారు చేయుచున్నాము.
ఉత్పత్తిదార్లు :
మెస్సర్స్. రంభ కాస్మెటిక్స్
అడయార్. మద్రాసు .600 020.

ఆంధ్రప్రదేశ్ మరియు ఒరిస్సాకు ఏజంట్లు :
మెస్సర్స్ నరేంద్ర ఏజన్సీస్
గవర్నర్ పేట, విజయవాడ— 520 002

"జ్ఞానా! ఏమిటిది?" అన్నాను. నా కంఠం నిండా ఆదుర్దా.

"వదులు, రాజీ! నన్ను వదులు. నేను చచ్చిపోతాను" అని గింజుకో సాగింది.

అదేమీ చిన్నపిల్లకాదు. ఒంటి చేత్తో తీసి ఇవతల పడేయుడానికి. నా రెండు చేతులతో పట్టుకున్నా, దాన్ని రక్షించగలనా అన్న అనుమానం, ఆదుర్దా! కానీ నాకు దాన్ని పట్టుకునే అదనపు శక్తిని తెచ్చి పెట్టాయేమో? ఒక చేత్తో దాన్ని గట్టిగా పట్టుకుని, మరో చేత్తో నూతిలో వేళ్ళాడ దీసిన దాని కాళ్ళను పైకి తీశాను.

అది, "వదులు. వదులు, రాజీ! నాకు బ్రతకాలని లేదు" అని గింజుకుంటూనే ఉంది.

ఒక పక్క దానితో బాటు నేనూ నూతిలో పడిపోతానేమోనని భయం!

నా శక్తిని పూర్తిగా ఉపయోగించేశాను. దేవుడు కరుణించాడు. నా ప్రయత్నం ఫలించింది. అది నా మీద పడింది. మే మిద్దరం కలిసి నూతిపళ్ళెంలో పడిపోయాము.

"ఏమిటి, జ్ఞానా, నీకు మతేమన్నాపోయిందా?" అంటూ దాన్ని చూశాను.

దాని రెండు కళ్ళలోంచి కన్నీళ్ళు కారిపోతున్నాయి.

"అసలు నువ్వెందుకు నన్ను ముట్టుకున్నావు? నేను సుఖపడటం నీ కిష్టం లేదా? " అంటూ, మళ్ళీ లేచి నూతిగోడ ఎక్కబోయింది.

నేనింకా వద్దాకాన్ని లేవనేలేదు—మళ్ళా దాని ప్రయత్నం చూసి అదిరి పడ్డాను.

"జ్ఞానా! చుట్టుపక్కలందర్నీ కేకేసి పిలుస్తాను. జాగ్రత్త! మర్యాదగా లోపలికి నడు" అని అరిచాను.

నాకు తెలియకుండానే నా గొంతు గట్టిగా మోగింది.

నిజంగా ఎవరన్నా వచ్చేస్తారేమోనని జ్ఞాన భయపడ్డట్టుంది. ఏదో ఒక్క క్షణంలో అంతులేని విరక్తి వల్ల చచ్చిపోవాలని వచ్చిన ఆ ఆలోచన, ఆ ఘడియ గడవగానే బలహీనం అయి ఉండవచ్చు కూడా. జ్ఞాన గోడమీది కాలు దించేసింది.

వెంటనే, "రాజీ" అంటూ నా ఒళ్ళో ముఖం దాచుకుని ఏడ్చేసింది.

అంత అలవికాని దుఃఖానికీ, చచ్చిపోవాలనీ దాని ప్రయత్నానికీ కారణలేమిటో నాకు తెలుసు. అందుకనే, నా మనసు కూడా దాని పరిస్థితికి తట్టుకోలేకపోయింది. దానితో బాటు నేనూ ఏడ్చేశాను. రెండు నిమిషాలు ఇద్దరమూ కలిసి ఏడ్చేశాము. నాకు చటుక్కున కర్తవ్యమేమిటో గుర్తు వచ్చింది. కళ్ళు తుడుచుకున్నాను. దాని తలమీద నుంచి, వీపు దాకా రెండుసార్లు నిమిరాను. అలా చేయటం వల్ల నేను కూడా తేరుకున్నాను. "లే, జ్ఞానా, లే ఇంట్లోకి పద" అంటూ దాన్ని బలవంతంగా నిలబెట్టాను. ఒకసారి చుట్టూచూశాను. చిమ్మ చీకట్లే నాకాదు. సూర్యకిరణాలు కాంతి నినుమడించి వేస్తున్నాయి. కానీ. ఎవ్వరూ మమ్మల్ని గమనించటం లేదని తెలుసుకుని స్థిమితపడ్డాను.

వాళ్ళ ఇంటి తలుపు గడియపెట్టి, దాన్ని మా ఇంట్లోకి తీసుకు వచ్చాను. తలుపు వేసి, జ్ఞానను మంచం మీద కూర్చోబెట్టాను. కుండలోంచి ఒక గ్లాసు చల్లటి నీళ్ళు తీసుకుని, దాని దగ్గరికి వచ్చాను. అది ఇంకా మొహం చాటు చేసుకుని ఏడుస్తూనే వుంది.

"ఇదిగో, ఈ నీళ్ళు తాగు" అంటూ దాన్ని కుదిపాను.

అది రెండుసార్లు నా చేతిని తోసేసింది. గ్లాసులోంచి ఒలికిన నీరు, దాని చీరమీదే పడి చీరను తడిపింది. అదేమీ లెక్క చేయలేదు. అది నిండా మునిగిపోయి ఉంది మరి!

ఏం చేయాలో నా కర్థం కాలేదు.

కానీ, దాన్నలా వదిలేయటం కూడా నా కిష్టం లేదు. చావు నుంచి దాన్ని కాపాడటానికి భగవంతుడు నన్నే పంపినందుకు నా కెంతో తృప్తిగా వుంది. అంటే అది చచ్చిపోవటం దాన్ని పుట్టించిన ఆ దేవుడికి కూడా ఇష్టం లేదన్న మాట. కారణం అది మంచిది. దాని మనసు మంచిది. మంచివాళ్ళే భూమ్మీద వుండాలి. అందుకే అది చావబోయి బ్రతికింది — అని నాలో నేను ఆనందపడిపోయాను. ఇప్పుడు నీళ్ళు తాగననే దాని మొండితనాన్నే భరించలేకపోయాను. "జ్ఞానా! మంచిగా చెబితే వినవా? మంచినీళ్ళు తాగమంటూంటే ఏమిటా మొండితనం? మీ పిన్ని వస్తే జరిగింది చెప్పేస్తాను" అన్నాను కోపంగా.

ఏమీలేదు — అది ఒక గ్లాసు నీళ్ళు తాగితే దుఃఖం మింగుడు పడుతుందనీ, నోరు విప్పి నాలుగు మాటలు మాట్లాడితే దాని మనో వ్యథ తగ్గుతుందనీ నా ఆరాటం.

పిన్ని అనగానే, నీళ్ళందుకుని తాగేసింది జ్ఞాన. పాపం! దాన్నప్పుడు చూస్తుంటే నా గుండె ఆర్ద్రమైపోయింది.

అవును, దానికి పాపం! తల్లి లేదు. చిన్న తనంలోనే పోయిందిట.. అప్పుడు దానికి ఏ నిమిదేళ్ళోనట. ఆ మరుసటి సంవత్సరమే వాళ్ళ నాన్న పెళ్ళి చేసుకొని, ఇప్పటి ఈ పిన్నిని దాని పాలిట యమదూతను చేశాడు.

కన్నతల్లి కనుపించని దిగులూ, పినతల్లి ఆటుపోట్లూ! ఎప్పుడూ దాని అవహేళన చేయటం, అందం లేదని వెక్కిరించటమే ఆమె పంతట. పాపం! ఆ లేత వయసు నుంచీ జ్ఞాన ఒంటరిదే కాకుండా భయస్థురాలైపోయింది కూడా. తాను అనాకారి నన్న న్యూనతా భావం దాని మనసులో బాగా చోటు చేసుకుంది. అదే దాని మనసు రోజు రోజుకూ క్రుంగదీయసాగింది.

కానీ పిన్ని అనబడే ఆ మహాతల్లికి ఏ బ్రహ్మోపదేశమో కానీ, జ్ఞాన చదువుకు మాత్రం ఎట్టి అంతరాయం కలిగించలేదు.

కలిగించి ఉంటే, జ్ఞాన ఇంట్లోనే మగ్గి, చాకిరితో చితికి, ఎప్పుడో చచ్చిపోయి ఉండేదనిపిస్తుంది నాకు.

దేవుడు దానికి అందం ఇవ్వలేదు కానీ, తెలివితేటలిచ్చి ఆ లోటును భర్తీ చేశాడు. జ్ఞాన చక్కగా చదువుకోవటంలో కొంత ఆనందం వెతుక్కుంది.

దానికి రెండు మూడు సార్లు క్లాస్ ఫస్ట్ ప్రైజులు కూడా వచ్చాయట.

కానీ, కొంతమంది అసూయాపరులు, దాని ఆనందాన్ని పంచుకునే విశాల హృదయం లేక 'అబ్బా! ఈ చింపాంజీకి ఇంత తెలివి తేటలున్నాయా?' అని అపహాస్యం చేశారట. అదే చెప్పింది పాపం!

ఆ మాట నాతో చెప్పకుండానూ ఉండలేక పోయింది. చెప్పి ఊరుకోలేకనూ పోయింది. కళ్ళు నిండా నీళ్ళు పెట్టుకుంది.

"పోనీలే, జ్ఞానా, తెలివి లేని వాళ్ళేదో కూశారని నువ్వు మనసు కష్టపెట్టుకోకు" అంటూ, దాని కళ్ళు ఒత్తాను.

"రాజీ! నువ్వొక్క దానివేనే నా మనస్సర్థం చేసుకున్నది" అని అదంటూంటే నాకెంతో బాధ కలిగింది. సంతోషమూ కలిగింది.

ఆదీ, నేనూ బి. ఏ. లో కలుసుకున్నాము. ఒకే ఇంట్లో పక్క పక్క వాటాల్లో ఉండేవాళ్ళం. ఒకే కాలేజీలో చదువుకున్నాము.

మొదట దాన్ని చూడగానే నాకూ అదోలా అనిపించింది. 'నేనూ మీతో వస్తాను ఉండండి' అని, నాతో మొదటిసారి కాలేజీకి వచ్చేటప్పుడు, దాని పక్కను నడవాలంటే అదోలా అనిపించింది.

కానీ రోజు రోజుకూ దాని మంచితనం, స్నేహశీలత, ఉపకార నైజం — ఇవన్నీ నన్ను ఆకట్టుకున్నాయి.

ముఖ్యంగా, 'అందరూ నేను అందంగా లేనని నన్ను పలకరించరు. నాతో స్నేహం చేయరు. నన్ను లెక్క చేయరు కూడా. నా కెంత బాధగా ఉంటుందో తెలుసా? కానీ, నేనేం చేయను — ఆ భగవంతుడు నన్నిలా పుట్టిస్తే? అందంగా ఉండాలని నాకు మాత్రం ఉండదా? ఇప్పుడు మీరందంగా ఉంటే, అందులో మీకు మీరు చేసుకున్న దేమీ లేదు కదా! అలాగే అందవిహీనత కూడా! పోనీ నా ఒక్కదాన్ని తప్పించి, ఈ ప్రపంచంలో మిగిలిన వాళ్ళందరూ అందగాళ్ళేనా, చెప్పండి? అందరూ నాకు దూరంగానే ఉంటారు. కానీ, మీరింకా నాతో మాట్లాడుతూనే ఉన్నారు. మీతో నేను స్నేహం చేయవచ్చా? నేను మీకు నచ్చానా?' అని అది అడిగినప్పుడు నీళ్ళు నిండిన దాని కళ్ళూ, జీరపోయిన దాని కంఠం నన్నమితంగా కదిల్చి వేశాయి. అవును మరి, జ్ఞాన చెప్పింది నిజమే కదా?

ఆ రకంగా దాని మనసులోని బాధ నా మనసుకు దగ్గరగా చేర్చింది.

"అబ్బే! నా కా పట్టింపేమీ లేదండి. మీలాంటి మంచివాళ్ళను నేను లైక్ చేస్తాను" అన్నాను అప్రయత్నంగా.

ఆ నా మాటే జ్ఞానకు కొత్త ఊపిరి పోసినట్టుగా తృప్తిపడి పోయింది. ఎప్పుడూ లేనంతగా ఆనాటి నుంచి నాతో మసలసాగింది. అలా స్నేహం ప్రాణం పోసుకుని, దినదినాభివృద్ధి పొందింది. దాని కోసం నా అందాన్ని ఇనుమడించే కొన్ని అలంకరణలు చేసుకోటటం మానేశాను.



## ముందు వెనకలు

ఒక కుర్రవాడు దొంగతనంకోసం ఒక ఇంట్లో ప్రవేశిస్తుండగా పట్టుబడ్డాడు.

"వెధవా. . . ఇంత చిన్న వయసులో నీ కిటువంటి వెధవ బుద్ధులా? నీ లాటి వాణ్ణి కన్న మీ తలిదండ్రుల్ని అనాలి" అని విసుక్కున్నాడు అతన్ని పట్టుకున్న పెద్దమనిషి.

"మీ నాన్న ఏం చేస్తాడు?" అని అడిగాడు మరో పెద్దమనిషి.

"మా నాన్నాండీ...మరే...మా నాన్నే...నన్నేమో ముందు వేపు నుంచి రమ్మన్నాడండీ. తనేమో వెనకనుంచి లోపలకు వస్తా నన్నాడండీ' భయపడుతూ చెప్పాడు కుర్రవాడు.

—భారతి

దాన్ని వెక్కిరించే వాళ్ళ నందరిని నే నెదిరించి పోట్లాడి వచ్చేదాన్ని—దాని కోసం, దాని తృప్తి కోసం!

కానీ, ఏడవటమనేది మాత్రం దానికి తప్ప లేదు.

ఎదిరించినా, పోట్లాడినా, దాని కోసం నేనున్నానని నిలిచినా దాని అనాకారి తనాన్ని ఏదో విధంగా ఇతరులు హేళన చేస్తుంటే అదెలా తేరుకుంటుంది? దానికి నే నే విధంగా మనో ధైర్యాన్ని ఇవ్వాలి? ఇది నా కో సమస్యగా నిలిచింది. దానితో బాటు నేనూ కొంత సతమతమయ్యాను.

కానీ, ఒకటి. ఇంకెప్పుడూ అలాంటి ఆత్మహత్యా ప్రయత్నం చేయవద్దని దాని చేత ఒట్టు వేయించుకున్నాను.

జ్ఞానా, నేనూ ఒకటిగా ఉన్నంతకాలం ఎలాగో దాన్ని కాపాడుకుంటూ వచ్చాను.

ఇద్దరం బి. ఏ. ఫస్ట్ క్లాసులో పాసు అయ్యాము.

తరవాత మా వాళ్ళు నాకు పెళ్ళి చేసేశారు. (పెత్తనం నాకే ఇచ్చి ఉంటే జ్ఞాన కోసం బ్రహ్మచారిణిగా ఉండిపోయేదాన్నేమో?)

విడిపోయే ఘడియనే భయం భయంగా ఎదురు చూస్తున్న మా రెండు హృదయాలూ ఆ ఘడియ రాగానే బద్దలైపోయాయి. ధైర్యంగా ఉండమని దానికెన్నో చెప్పాను. వెళ్ళాను. కానీ, ఏం చేయను? నా అంతర్థానం దాని గుండెలో అగాధాన్ని సృష్టించక మానలేదు.

నేను లేకుండా కొంతకాలం అదెలా బ్రతికిందో నాకు తెలియదు. కానీ, ప్రాణ త్యాగం చేసుకోదని మాత్రం నమ్మాను!

అయినా మనిషిని ఏ పిచ్చి ఎటు తీసుకు వెళుతుందో చెప్పటం కష్టమే! ఎలా ఉందో జ్ఞాన?

ఇంతకూ జ్ఞాన మాట ఇప్పు డింతగా ఎందుకు గుర్తు వచ్చిందంటే — అసలు నా మనసు దాన్ని మరవదు. కాకపోతే, సంసారపు గొడవల్లో పడి దాన్నే స్మరిస్తూ ఉండలేకపోయాను.

అసలు సంగతి. చాలా సంవత్సరాలుగా పెట్టెలో అడుగున పడేసిన చీరను ఈ వేళ కట్టుకున్నాను.

ఆ చీరే ఇంతగా జ్ఞాపకాల్ని త్రవ్వి తీసింది.

ఆ రోజుల్లో మా నాన్నగారు ఏదో పనిమీద బొంబాయి వెళ్ళి నప్పుడు నాకూ, అక్కయ్యకూ ఒకేలాంటి చీరలు తెచ్చారు. కానీ, అక్కయ్య కది నచ్చలేదు.

వెంటనే నేను, "నాన్నా! ఇది జ్ఞాన కివ్వండి. అక్కను తనకు నచ్చినది కొనుక్కోమనండి." అని ఆదీ, నేనూ ఒకే చీర కట్టుకోవాలన్న సరదా కొద్దీ అడిగాను.

నాన్నగారు ఒప్పుకున్నారు. నా కెంత సంతోషం వేసిందో! అప్పుడు నా హృదయాన్ని ఇతరులు చూడగలిగితే పురివిప్పి ఆడే నెమలిలా కనిపించి ఉంటిది.

"జ్ఞానా! నాన్నగారు మన ఇద్దరికీ ఒకేలాంటి చీరలు తెచ్చారు — చూశావా!" అంటూ, దాని ఒళ్ళో చీర పడేశాను.

"రాజీ! ఈవేళ ఇద్దరం కాలేజీకి ఇదే కట్టుకుందామా?" అని అడిగింది — అదీ ఎంతో సరదాగా.

అలాగే చేశాము. కానీ, అంతదాకా మా మనో సముద్రంలో లేచిన సంతోషపు కెరటం ఒక్కసారి నేల కరుచుకు పోయింది. కొందరు జ్ఞానను వెక్కిరించి, అవమానించారు.

"ఈ చీర నీకు బాగుంది, రాజీ, కానీ జ్ఞానకూ..." అడగకపోయినా ఒక అమ్మాయి అధిక ప్రసంగం.

అక్కడే జ్ఞాన మొహం చిన్న బుచ్చుకుంది.

"పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్టు — అలాటి చీరె కట్టగానే అందం వచ్చేస్తుందా?" — మరొక వ్యాఖ్య.

దానికి జ్ఞాన మౌనంగా రోదించింది.

ఏమిటో ఆడపిల్లలై ఉండీ, అర్థం లేని కిసకిసలు. వ్యర్థ ప్రసంగాలు,

ఇంక, మగ పిల్లల మాట. అడగనే అక్కర్లేదు.

వాళ్ళంటే జ్ఞానకు చచ్చేటంత భయం!

"అరేయ్! అందం పొంగి ప్రవహిస్తుంది. జలకాలాడదాం. రండిరోయ్!" అని ఒకడు.

వంతగా ఈల వేయటం మిగత వాళ్ళు!

అందరికీ హీరోగా నిలిచేవాడు కిషోర్.

"ఈ అందం ఎవరికి నచ్చిందో వాళ్ళు వెంటనే

ఆ మూడు ముళ్ళూ వేసి, సొంతం చేసుకొండిరా. ఆలస్యమైతే — అమృతం విషం అన్నారు పెద్దలు. క్విక్ —'' కిషోర్ అంటూంటే, మిగిలిన వాళ్ళు చప్పట్లు కొట్టటం!

జ్ఞాన ఇంక తట్టుకోలేక పోయింది.

క్లాసు రూములోకి వెళ్ళి వెక్కి వెక్కి ఏడ్చేసింది.

'ఎందుకీ పని చేశానా?' అని నేను చాలా బాధపడ్డాను. ఆ మధ్యాహ్నం కాలేజీ ఎగ్గొట్టి, ఇద్దరం ఇంటికి వచ్చేశాము. అంతే ఆ చీర తరవాత ఎప్పుడూ నేనూ కట్టలేదు, జ్ఞానా కట్టలేదు.

ఇన్నాళ్ళకిది నా ఒంటి మీద — పాత జ్ఞాపకాలను రేపుతూ కాస్సేపు ఆ చీరనే రెప్ప వేయకుండా చూస్తూ ఉండిపోయాను.

'పాపం! జ్ఞాన' అనుకున్నాను—దాని మీద జాలిగా, మళ్ళీ బాధగా.

''పోస్ట్!'' అన్న కేక వినిపించి లేచాను.

ఆయన పేరిట రెండు ఉత్తరాలు. మూడ్లో కవరు నాకు. ఎవరా? అనుకుంటూ తెరిచాను.

కలా? నిజమా? అమితాశ్చర్యం వేసింది. కొన్ని యాదృచ్ఛికంగా జరిగినా అనుకుని జరిగినట్టు ఉంటాయి!

ఆ ఉత్తరం — జ్ఞాన వ్రాసినది!

సంతోషం, ఆత్రుత మిళితమై, నా కన్నులు ఆ అక్షరాల వెంట పరుగెత్తాయి. హృదయం అందలి సంగతుల్ని ఆకళింపు చేసుకుంటూంది.

జ్ఞాన ఇప్పుడు ఈ వూళ్ళోనే ఉంటూందట. మా వారి ఆఫీసులోనే పని చేస్తుందట.

పెళ్ళి అయిందట. ఇద్దరబ్బాయిలట.

అడ్రసిచ్చి, ఇంటికి రమ్మని వ్రాసింది.

నా ఆత్రుతలో ఉత్తరానికి బదులు అదే వచ్చి ఉండకూడదా అనిపించింది.

రాలేదు కాబట్టి నేనే పరుగెత్తాను.

* * *

''రావే, రా. ఈ వేళ నువ్వు వస్తావని ఎందుకో ప్రొద్దుటి నుంచి అనిపిస్తూంది నాకు'' అంటూ నవ్వుతూ ఎదురు వచ్చిన జ్ఞానను చూడగానే నా కన్నుల్లో కోటి ప్రభలు కనుపించే ఉంటాయి!

''జ్ఞానా! బాగున్నావుటే? ఎన్నేళ్ళయింది నిన్ను చూసి!'' దాన్ని ఆత్మీయంగా హత్తుకుంటూ అన్నాను.

రెండు చేతులతో నన్ను పొదివి పట్టుకుని లోపలికి తీసుకెళ్ళింది.

నేను తీసుకు వచ్చిన మిఠాయి, పూవులు, చీర, రవికె దాని చేతిలో పెట్టాను.


''ఏమిటే ఇదంతా? అత్తారింట్లో ఉన్న ఆడపిల్లను చూడడానికి వచ్చినట్టు?''

''మరి. నాకు చెప్పకుండా నువ్వు అత్తవారింటికి వెళ్ళావు కదూ? అందుకే ఏకంగా అమ్మనైన తరవాత చూస్తున్నాను నిన్ను'' అన్నాను.

అది నవ్వింది ఎంతో నిండుగా! తల్లి స్థానాన్ని అందుకుందిగా మరి? గదంతా ఒకసారి కలియ చూశాను. చాలా పొందికగా, శుభ్రంగా పర్చి ఉంది. గోడలకు ఉన్న రెండు మూడు ఫోటోలు ప్రకృతి సౌందర్యాన్ని చూపిస్తున్నాయి. ఇంటి సభ్యుల పబ్లిసిటీ లేదక్కడ!

దాని టేస్ట్ నాకూ నచ్చింది.

గదిలో ఒక మూల చిన్న టేబుల్ — మనోరంజకమైన ఒకే రంగు గుడ్డను కప్పుకుని ఉంది. దాని మీద రేడియో, రేడియో మీద


అన్ని ముఖ్య కేంద్రములలో డీలర్లు కలరు.

'గాంధీజీ' సూక్తులను చెబుతున్న మూడుకోతుల బొమ్మలు.

"ఇల్లూ, అలంకరణ — చాలా బాగుందే" అన్నాను ప్రశంసాపూర్వకంగా. దాని పిల్లలు ఎలా ఉంటారో ఇందాకటి నుంచి ఆతృతగా ఉంది.

"ఏరీ నీ పుత్రులు ?" అన్నాను.

పిలిచింది—ఇద్దరూ వచ్చారు.

ఒకడికి ఎనిమిదేళ్ళు, ఒకడికి ఆరేళ్ళు ఉంటాయి. చాలా ముద్దుగా ఉన్నారు. ఇద్దరికీ వాళ్ళ నాన్న పోలికలే కాబోలు! వాళ్ళను చూస్తుంటే ఎక్కడో చూసినట్లు ఉంది.

"నేను చెపుతూండేదాన్ని కదూ — రాజీ ఆంటీ అని? ఆవిడే ఈవిడ" అంటూ నన్ను వాళ్ళకు పరిచయం చేసింది జ్ఞాన.

"నమస్తే, ఆంటీ!" అన్నారు ఇద్దరూ ఒకేసారి.

"నమస్తే. రండి, బాబూ! కూర్చోండి" అని పిలిచాను. వాళ్ళ అణకువ, ఆ వినయం నన్నెంతో ముగ్ధురాల్ని చేశాయి. మరి జ్ఞాన పెంచే పిల్లలు కదూ? ఈ పిల్లలకు రూపంతో బాటు మనో సౌందర్యం కూడా అబ్బింది.

పెద్దవాడు నా దగ్గర కూర్చుంటే, చిన్నవాడు వాళ్ళమ్మ దగ్గర కూర్చున్నాడు. పిల్లలిద్దర్నీ కాసేపు పలకరించిన తరవాత వాళ్ళు అక్కడి నుంచి వెళ్ళిపోయారు.

"ఇద్దరూ కొడుకులే పుట్టారు, జ్ఞానా, నీకు!" అన్నాను. దాని అర్థం అది గ్రహించింది.

"ఆడపిల్ల పుట్టి ఉంటే నన్ను పోలేదేమో! పుట్టక పోవటం కూడా మంచిదే. వీళ్ళిద్దరికీ వాళ్ళ నాన్న పోలిక రావటం వాళ్ళ అదృష్టం" అంది.

దాని మనసు బాధ పడిందా? అనిపించింది కానీ అడిగేశాను. ఇంక ఏమీ చేయలేను.

కాఫీ ఫలహారాలయ్యాయి.

చిన్ననాటి మాటలు కొన్ని చెప్పుకుంటూ ఒక గంట సునాయాసంగా గడిపేశాము.

"మావార్ని పరిచయం చేస్తా. రావే" అంటూ నన్ను మరో గదిలోకి తీసుకు వెళ్ళింది.

"రాజేశ్వరి వచ్చిందండీ" అని అతనితో చెప్పింది.

అతను ఇటు తిరిగాడు.

నమస్కరించ బోయిన నేను, నోట మాట రాక ఆగిపోయాను అతన్ని చూసి!

"జ్ఞానా! ఇతను. . . . ?"

"నా భర్త . . . కిషోర్" అంది. ఇది కల కాదు. నిజమే అంటున్నాయి దాని చూపులు. ఇందు కేనా దాని పెళ్ళి విషయం నాకు తెలుపలేదు!?

"నమస్తే, రాజేశ్వరిగారూ!" అన్నాడు కిషోర్ ఎక్కడో చూస్తూ.

"నమస్కారం" అన్నాను నిర్లిప్తంగా.

ఒకనాడు జ్ఞాన రూపును వెక్కిరించి ఎగతాళి చేసిన, ఏడిపించిన కిషోర్ ఈ నాడు జ్ఞాన భర్త. ఇదెలా సంభవించింది? తెలుసుకునే దాకా నా మనసు నిలవలేదు.

ఐదు నిమిషాల్లో ఆ గది నుంచి బయటి పడి జ్ఞానను తొందర పెట్టాను.

"నువ్వు వెళ్ళిపోయావు. ఈ ప్రపంచంలో నీకొకర్నై పోయి కొన్నాళ్ళు స్తబ్దుగా గడిపాను, నా బ్రతుకు నా కే మాత్రం నచ్చలేదు, రాజీ! చచ్చి పోవటానికి కూడా వీలు లేకుండా పెద్ద ఒట్టు వేయించు కున్నావు. నీ మంచి మనసు ఇప్పుడు నా కీ జీవితాన్ని ఇచ్చి మేలునే చేసింది. రాలినే, రాజీ! ఉద్యోగం చేద్దామనిపించి అప్లికేషన్ పెట్టు కున్నాను. ఉద్యోగం వచ్చింది. పిన్ని పోయింది. నేనూ, నాన్నా మిగిలాము. ఏదో కొత్త జీవితంలో అడుగు పెట్టి నట్లనిపించింది.

"ఒకనాడు ఆఫీసు నుంచి ఇంటికి వస్తూంటే దారిలో ఒక ఆక్సిడెంటు. ఒక స్కూటరు, లారీ గుద్దు కున్నాయి. అందరూ అక్కడికి పరుగులు తీస్తూంటే, నేనూ వెళ్ళాను.

"చూస్తే ఆ స్కూటర్ మనిషి ఎవరో కాదు— కిషోర్. తెలిసిన వ్యక్తి కాబట్టి అతని కా ప్రమాదం జరగగానే, నాలో తెలియని తత్తరపాటు పుట్టింది. ఆ పరిస్థితిలో అక్కడ అతనికంటూ ఎవ్వరూ లేకపోయే సరికి, నేనే అతని మనిషిగా వ్యవహరిం చేశాను. పాపం! తలకు బలమైన గాయం తగ లటం వల్ల దృష్టి కోల్పోయారు.

ఈ చివరి మాటకు ఇంకోకసారి అదిరి పడ్డాను.

'ఏమిటీ! కిషోర్‌కు చూపులేదా?'

ఇందాకే ఆ విషయం గ్రహించ నందుకు నాలో నేను ఆశ్చర్యపోతూ అడిగాను.

అవునన్నట్టు తల ఊపింది జ్ఞాన.

"అయితే, నువ్వు...నువ్వు గుడ్డి వాన్నెందుకే..." మాట పూర్తి చేయనీయ లేదు. నా నోరు మూసేసింది.

కిషోర్ అక్కడికి ఎప్పుడు వచ్చాడో నేను గమనించలేదు. వచ్చి, కుర్చీలో కూర్చున్నాడు.

నా ప్రశ్న కది, అతని జవాబు కాబోలు.

"ఆక్సిడెంటు జరగటం వల్ల నాకు దృష్టి పోయిందేమోకానీ, అప్పుడే నాకు కనువిప్పు కలి గింది, రాజేశ్వరిగారూ! నాకంటూ మిగిలింది. ఆమె మా అమ్మ ఒక్కర్తే నా కిలా జరగ్గానే ఆవిడ గుండె పగిలిపోయింది. నాస్థితిలో ఒంటరిగా వదిలేయకుండా, దెబ్బతిన్న నా అవసరాలను చూస్తూ జ్ఞానేశ్వరి తన ఇల్లు మరిచి మా ఇంటికీ, ఆస్పత్రికీ ఎన్ని సార్లు తిరి గిందో! నాకెంత సేవ చేసిందో! చదువుకునే రోజుల్లో ఆమె పట్ల నా ప్రవర్తన మరిచి పోయి ఉండదు. అయినా, మహోన్నత శిఖరాలను దాటిన ఆమె మనసే నా కంతటి సేవ చేయించింది. ఎన్ని జన్మ లెత్తినా జ్ఞానేశ్వరి ఋణం నేను తీర్చు కోలేను. ఆమె మనిషికాదు దేవత. అంధుణ్ణై అయిన తరవాత గ్రహించాను—అందమైన మనసు నెలా అర్థం చేసుకోవాలన్నది. 'మీ ఋణ మెలా తీర్చు కోమంటారు. జ్ఞానేశ్వరీ?' అని ఆమె చేతులు పట్టుకుని నే నడిగి నప్పుడు ఏమందో తెలుసా?

'చూపు కోల్పోయిన మీరు ఒంటరిగా ఎలా జీవించ గలరు? మీరు ఒప్పుకుంటే, మీ భార్యగా జీవితాంతం మీకు తోడూ నీడగా ఉంటాను' అన్నది.

"హుఁ! ఈ కోరిక ఋణ భారాన్ని పెంచటమే నని నే ననుకుంటే, జ్ఞానేశ్వరి తన ఆ కోరిక తీరుస్తేనే ఋణం తీర్చుకున్నట్టూ అని అంది. ఆ పరిస్థితిలో నేనేం చేయాలి. చెప్పండి? జ్ఞానేశ్వరి కోరినట్టుగా చేయటమే చివరికి నాకు దక్కింది" అని ముగించి, నిట్టూర్చాడు కిషోర్.

ఎందుకో, కిషోర్ మీది కోపం నాకింకా తగ్గ లేదు. అత నొక అవకాశ వాదిలా కనుపించాడు. లేక పోతే ఈ గుడ్డివాణ్ణి ఏ స్త్రీ పెళ్ళాడుతుంది? ఎవతె ఇలాంటి సేవలు చేస్తుంది? దూరం ఆలోచించి అడిగినప్పుడే ఒప్పేసు కున్నాడు. జ్ఞానేశ్వరి తన అంద విహీనతను నెపంగా పెట్టుకుని తనను అవ మానించిన వాడికే తలవంచి మూడు ముళ్ళూ వేయించుకుంది. గుడ్డి వాడితో బ్రతుకు ముడి వేసుకుని, ఏ ముద్దూ, ముచ్చటా లేకుండా, మనసు చంపుకుని బ్రతుకుతూందని పించింది.

కాస్సేపు ఏమీ మాట్లాడక నంగా ఉండి పోయాము. తరవాత కిషోర్ అక్కడి నుంచి వెళ్ళి పోయాడు. ఆపుకోలేక అడిగాను. జ్ఞానా! ఎందుకే ఇలా చేశావు?" అని.

"నువ్వు నీ ఆవేశాన్ని తగ్గించుకుని నేను చెప్పేది విను. నిదానంగా ఆలోచించు, రాజీ! కళ్ళున్న వా డెవడూ నన్ను పెళ్ళి చేసుకోడు. పోనీ, ఆస్తిని చూసి వస్తాడని అనుకోవటానికీ లేదు. నీకు తెలియ దేముంది చెప్పు? నా వయసూ దాటి పోతూంది. కానీ, ఎవరికో ఒకరికి ఉపయోగ కరంగా బ్రతు కుని గడిపి వేయాలన్న నా తపన కిషోర్‌ను అలా అడిగింప జేసింది! ఆ సమయంలో అతన్ని చూస్తే జాలితో గుండె నిండి పోయింది. అడిగాను. జరిగి పోయింది. అదీ ఒక మంచికే, రాజీ! లేకుంటే నేనింత అందమైన పిల్లలకు తల్లినై ఉండే దాన్నా? ఇప్పుడు నన్ను ప్రేమించేవాళ్ళ ఒకరు కాదు— ముగ్గురు. నా భర్త, నా పిల్లలు రాజా, రమేష్. ఇంతకన్న ఒక స్త్రీకి ఏమి కావాలి, చెప్పు?"

నవ్వుతూ మెరిసే కళ్ళతో నన్ను చూస్తున్న జ్ఞాన చూపుకి నేను కట్టుబడి పోయాను. అది చెప్పేది వింటుంటే, అదీ నిజమే కాబోలనిపించింది. ఎగసిపడే నా మనసు తృప్తితోనే సర్దుకోసాగింది.

ఏదో విధంగా అది సంతోషంగా ఉంటే చాలు నని అనిపిస్తూంది ఇప్పుడు.

"అయితే వస్తానే. నువ్వు కూడా మా ఇంటికి రావాలి సుమా" అన్నాను.

"మరి, ఈ వూళ్ళో ఉన్నంతకాలం మనం వస్తూ పోతూ ఉండవద్దూ ?" అంది జ్ఞాన.

బొట్టు పెట్టింది. పిల్లలు "టా టా" చెప్పారు.

నేనూ "టా టా" చెబుతూ ఇంటికి బయల్దేరాను.

*

---

## దూరదృష్టి

మగవారి కన్న ఆడవారికి దూరదృష్టి ఎక్కువ. పూర్వాపరాలు తెలియక పోయినా, ఆడవారు చేసే నిర్ణయాలు అన్నీ తెలిసి చేసిన మగవారి నిర్ణయాల కన్న మెరుగ్గా ఉంటాయి.

—ఇక్‌మన్